JAYABHERI.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । గురువారం 15-01-2026
Medchal - Malkajgiri । Tuursday 15-01-2026
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
Follow:
సంపుటి : 02 । సంచిక : 230
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 230 । Pages : 8 । ₹: 5






పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

సంక్రాంతి సందర్భంగా నేడు (15-01-2026) మా ఆఫీస్ కు సెలవు. కావున శుక్రవారం (16-10-2024) సంచిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం

...ఎడిటర్, జయభేరి దినపత్రిక

రాష్ట్రంలో రాజకీయ వేడి పట్టణాలకు చేరింది. నిన్నటిదాకా పల్లె పల్స్ పట్టుకోవడంలో పోటీ పడ్డ ప్రధాన పార్టీలు, ఇప్పుడు అర్బన్ ఓటరును మచ్చిక చేసుకునే పనిలో పడ్డాయి. పంచాయతీ ఎన్నికల ముగిసిన వెంటనే వెంటనే మున్సిపల్ వార్ కోసం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ తమ అస్త్రశస్త్రాలను సిద్ధం చేస్తున్నాయి. షెడ్యూల్ రాకముందే బస్తీ మే సవాల్ అంటున్నాయి.



# తెలంగాణలో మున్సిపల్ హీట్

- పట్టణాలపై పార్టీల స్పెషల్ ఫోకస్..
- పంచాయతీ ఎన్నికల ముగిసిన వెంటనే మున్సిపల్ వార్ కోసం సిద్ధం
- బస్తీ ఓటరును ఫిదా చేయడమెలా?
- మరో నెలరోజుల్లో వచ్చే మున్సిపల్ వార్‌లో నెగ్గడం ఎలా?
- షెడ్యూల్ రాకముందే బస్తీ మే సవాల్

**జయభేరి, హైదరాబాద్ :**

మొన్నటిదాకా గ్రామీణ ఓటరు పల్స్ పట్టుకోవడంతో తెగ పోటీపడి, పంచాయతీ ఎన్నికల్ని రంజుగా మార్చేశాయి పార్టీలు. ఇక ఇప్పుడు అర్బన్ ఓటరు వంతు. బస్తీ ఓటరును ఫిదా చేయడమెలా? మరో నెలరోజుల్లో వచ్చే మున్సిపల్ వార్‌లో నెగ్గడం ఎలా?అనే ఆలోచనతో పార్టీలు దూకుడు పెంచాయి. ఈ మేరకు నేతల నుంచి డైనమైట్లు లాంటి డైలాగులు పేలుతున్నాయి. ఫిబ్రవరిలోనే మున్సిపల్ జరిగే అవకాశం ఉంది. ఈ నెల 16నుంచి మున్సిపాలిటీల్లో సీఎం రేవంత్ ప్రచారానికి సిద్ధమయ్యారు. అపోజిషన్ పార్టీ బీఆర్ఎస్ అంతకుముందే మేలుకుంది. జిల్లా స్థాయి సమావేశాలతో లీడర్లను కేటీఆర్ అప్రమత్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేలు, సీనియర్ లీడర్లు, పార్టీ జిల్లా ప్రెసిడెంట్లతో వరుసగా భేటీ ఔతూ వాళ్లలో భరోసా నింపుతున్నారు. 4వేలకు పైగా గ్రామపంచాయతీల్లో గెలిచాం, రెండేళ్లలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఏ స్థాయిలో పెరిగిందో దీన్ని బట్టే అర్థమౌతోందంటూ క్యాడర్‌కి గులాబీ పార్టీ అధిష్ఠానం బూస్ట్ ఇస్తోంది. సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని చేరికల సమయంలో మాజీ మంత్రి హరీశ్ రావు సుతిమెత్తగా తనదైన ట్రీట్‌మెంట్ మొదలుపెట్టారు. రూలింగ్ పార్టీ కూడా జూబ్లీహిల్స్ ఇచ్చిన జోష్‌తో రంగంలోకి దిగింది. క్వార్టర్ ఫైనల్స్ కొట్టాం, రేపటిరోజున సెమీఫైనల్స్ కూడా కొట్టబోతున్నాం.. ఫైనల్స్‌లో కూడా మాదే విక్టరీ అంటోంది . పంచాయతీ ఎన్నికల్లో కంటే మున్సిపల్ పోరులో ఎక్కువ సత్తా చూపుతామన్న ధీమాతో రేవంత్ సర్కార్ ఉంది. పంచాయతీ ఎన్నికల్లో అంతో ఇంతో ఉనికిని చాటుకున్న కమలం పార్టీ.. పట్టణ ఓటుపై ఫోకస్ పెంచింది. మున్సిపాలిటీల్లోని 2వేల 996 వార్డుల్లో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయింది. మొత్తం 117 మున్సిపాలిటీలు.. 6కార్పొరేషన్లు, 52 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. అటు మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లపై కూడా తెలంగాణ సర్కార్ కసరత్తు షురూ చేసింది. వార్డులు, చైర్‌పర్సన్ స్థానాలకు మున్సిపల్ శాఖ నేడో రేపో రిజర్వేషన్లు ఖరారు చేసి, ఈసీకి పంపనుంది.

# మహిళలపై దుష్ప్రచారం నేరం

## మహిళలను కించపరిస్తే దేశానికే నష్టం : సీపీ సజ్జనార్



- మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళ నకరమని సీపీ సజ్జనార్ అన్నారు. ఇక పై మహిళలను అవమానిస్తే సహించేది లేదని సీపీ వ్యాఖ్యలు

**జయభేరి, హైదరాబాద్, జనవరి 14:**

తెలంగాణలో మహిళా ఐఏఎస్ అధికారిపై అసభ్యకర కథనాలు ప్రసారం ఘటన తీవ్ర దుమారాన్ని రేపుతోంది. మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచిన కేసును విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్)ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ నడువనుంది. ఇదిలా ఉండగా.. మహిళా అధికారిపై అసత్య కథనాలు ప్రసారం చేయడంపై సీపీ సజ్జనార్ సోషల్

...మిగతాది 2 లో



# హైదరాబాద్ నగరవాసులకు అలర్ట్

- ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ డైవర్షన్
- ఈ మార్గంలో నెల రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు
- దారి మళ్లింపులు / ప్రత్యామ్నాయ మార్గాలు..
- ఆర్టీసీ బస్సుల దారి మళ్లింపు..

**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి ఫ్లైఓవర్లు, ఎలివేటెడ్ కారిడార్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తున్నారు. అయితే ఈ మౌలిక సదుపాయాల నిర్మాణాలు జరిగేటప్పుడు.. ట్రాఫిక్‌పై ఆంక్షలు విధిస్తారనే విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో తాజాగా మరో

...మిగతాది 2 లో

# ఒక్కొక్కరి ఖాతాలో రూ.60 వేలు

*సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ శుభవార్త చెప్పింది. దాదాపురూ.2,600 కోట్లకు పైగా నిధులను విడుదల చేసింది. ఈమొత్తంలో డీఏ, డీఆర్ బకాయిలతో పాటు కాంట్రాక్టర్ల బిల్లులు కూడా చెల్లించనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5.7 లక్షల మందికి పైగా లబ్ధి చేకూరనుంది. ప్రతి ఉద్యోగి ఖాతాలో రూ.30 నుంచి రూ.60 వేల వరకు జమ కానున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యోగులకు నిజమైన సంక్రాంతి వచ్చిందంటున్నారు.*

- 6 సంవత్సరాల తర్వాత విడుదల

**జయభేరి, విజయవాడ, జనవరి 14 :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త చెప్పింది. దాదాపు రూ. 2,600 కోట్లకు పైగా నిధులను విడుదల చేసింది. ఈ డబ్బును డీఏ, డీఆర్ బకాయిల చెల్లింపునకు, అలాగే కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపునకు కేటాయించారు. 6 సంవత్సరాల తర్వాత సుమారు 60 నెలల బకాయిలు విడుదలయ్యాయి. ప్రభుత్వ నిర్ణయంతో సంక్రాంతి నాడు ఉద్యోగుల ఇళ్లలో నిజమైన పండగ వాతావరణం కనిపిస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, ఈ నిధుల విడుదలతో మొత్తం 5.7 లక్షల మంది లబ్ధి పొందుతారని తెలిపారు. వీరిలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, పోలీసు సిబ్బంది, కాంట్రాక్టర్లు ఉన్నారని వెల్లడించారు. ఆర్థిక శాఖ రూ. 2,653 కోట్ల

...మిగతాది 2 లో






2 లో

- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన శబరిమల

**జయభేరి, తిరువనంతపురం :**

శబరిగిరులపై మకర జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణల మధ్య మకర జ్యోతిని అయ్యప్ప మాలధారణలో ఉన్న స్వాములు భక్తి తన్మయత్వంతో దర్శించుకున్నారు. జనవరి 14వ తేదీ మకర సంక్రాంతి సందర్భంగా సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల మధ్య మకర జ్యోతి దర్శనమిచ్చింది. అయితే ఈ సారి మకరవిలక్కు ఉత్సవాలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. కేరళ హైకోర్టు ఆదేశాలతో దర్శన కోటాపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దాంతో పోలీసులు పక్కాగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ మకర దర్శనం కోసం సన్నిధానం, పంబ, శబరిమల కొండ, నీలిమల ప్రాంతాలు అయ్యప్ప స్వాములతో కిక్కిరిసిపోయాయి. దాంతో బుధవారం ఉదయం 10.00 గంటల తర్వాత పంబ నుంచి సన్నిధానానికి భక్తులను అనుమతించ లేదని సమాచారం. పంచగిరులు.. నీలిమల, కరిమల, శబరిమల, అప్పాచిమేడు, అలుదామేడు ప్రాంతాల్లో ఈ దివ్య జ్యోతి దర్శనం స్పష్టంగా కనిపించింది.

# చలాన్లు సరే మరి.. మీ సంగతేంటి...!?

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## మకర జ్యోతి దర్శనం

దాంతో ఆయా ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. శబరిమలలో సంక్రాంతి పండగ వేళ.. పంచగిరులపై మకరవిలక్కు (మకర జ్యోతి)గా అయ్యప్ప స్వామి వారు దర్శనమిస్తారని భక్తులు ప్రగాఢ విశ్వాసం. గత కొన్ని శతాబ్దాలుగా ఈ ఆచారం కొనసాగుతోంది. దాంతో లక్షలాది మంది భక్తులు శబరిమలకు మకర సంక్రాంతి వేళ.. తరలివస్తారు. మరోవైపు ఈ రోజు అంటే.. బుధవారం మధ్యాహ్నం 3.13 గంటల నుంచి మకర సంక్రాంతి పుణ్యకాలం ప్రారంభమైంది. దీంతో స్వామివారికి మేల్ శాంతుల పేరిట తంత్రిలు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఇక జనవరి 12వ తేదీన పందళం రాజప్రసాదం నుంచి బయలుదేరిన స్వామివారి ఆభరణాలు ఈ రోజు సాయంత్రం 5.20 గంటలకు స్వామివారి సన్నిధికి చేరుకున్నాయి. వాటిని స్వామివారికి అలంకరించి.. మహదీపారాధన నిర్వహించారు. ఈ దీపారాధన అనంతరం పొన్నంబలమేడు కొండపై మకరజ్యోతి మూడుసార్లు దర్శనమిచ్చింది. అంటే సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల వరకు అంటే పావుగంట మధ్య మూడుసార్లు స్వామివారు దీప రూపంలో దర్శనమిచ్చారు. జనవరి 19వ తేదీ వరకు స్వామివారి దర్శనం కొనసాగనుంది. ఆ మరునాడు అంటే జనవరి 20వ తేదీ ఆలయాన్ని మూసివేయనున్నారు.

## మహిళలపై దుష్ప్రచారం నేరం

మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరమని అన్నారు. ఇకపై మహిళలను అవమానిస్తే సహించేది లేదని సీపీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

**సీపీ సజ్జనార్ ట్వీట్ ఇదే..**

'మహిళలపై విమర్శ కాదు.. దుష్ప్రచారం నేరం. ప్రజా జీవితంలో విమర్శలు సహజమే. కానీ మహిళలపై వ్యక్తిగత దాడులు, చరిత్ర హననం, అసభ్య వ్యాఖ్యలు విమర్శలు కావు.. అవి క్రూరత్వం. ప్రభుత్వ ఉద్యోగి అయినా, ప్రైవేట్ ఉద్యోగి అయినా, గృహిణి అయినా మహిళ గౌరవం అపరిమితం. టీవీ చర్చలు, సోషల్ మీడియా పోస్టులు, వార్త కథనాల పేరుతో మహిళలపై దూషణలు అసహ్యకరం. నేడు ప్రతి పనిలో మహిళలు ముందువరుసలో నాయకత్వం వహిస్తున్నారు. పాలన, పోలీసు శాఖ, శాస్త్ర రంగం, మీడియా సహా ప్రజాజీవితంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇల్లుఉద్యోగం రెండింటినీ సమతుల్యం చేస్తున్నారు మహిళలు. కనిపించని బాధ్యతలతో కుటుంబాన్ని నడుపుతూ.. సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్న మహిళలపై దాడులు ప్రగతిపై దాడులే. భారతీయ సంప్రదాయం చెబుతున్న సందేశం ప్రకారం 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః' .. మహిళలకు గౌరవం ఉన్న చోటే సుభిక్షం ఉంటుంది. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరం. వ్యక్తిగతంగా దెబ్బతీయడం, ప్రతిష్ఠను నాశనం చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. మహిళలను గౌరవించని సమాజం భవిష్యత్తును కోల్పోతుంది. ముందుండి నడిపిస్తున్న మహిళలను కించపరచడం దేశానికే నష్టం. స్పష్టమైన సందేశం ఒక్కటే.. మహిళలపై అవమానం, వివక్ష, చరిత్ర హననం ఇక సహించబోము. ది ఫ్యూచర్ ఈజ్ ఫీమేల్.. ఆ భవిష్యత్తు గౌరవంతోనే నిర్మితమవుతుంది.. అవమానంతో కాదు' అంటూ సీపీ సజ్జనార్ ట్వీట్ చేశారు.

## ఒక్కొక్కరి ఖాతాలో రూ.60 వేలు

బిల్లులను బకాయిలు, పనుల చెల్లింపుల కోసం విడుదల చేసిందని కేశవ్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ మొత్తం నిధుల్లో, ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన ఒక డీఏ, డీఆర్ బకాయిల వాయిదా కోసం రూ. 1,100 కోట్లు విడుదల చేశారు. పోలీసు సిబ్బందికి రావాల్సిన సరెండర్ లీవ్ చెల్లింపుల కోసం అదనంగా రూ. 110 కోట్లు మంజూరు చేశారు. అలాగే, ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్, స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్, సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద చేపట్టిన పనుల కోసం రూ. 1,243 కోట్లు విడుదల చేశారు. ఇందులో నీటి సంరక్షణ, మొక్కలు నాటే కార్యక్రమం 'నీరుచెట్టు' కింద బిల్లుల కోసం సుమారు రూ. 40 కోట్లు ఉన్నాయి. ఈ చెల్లింపుల వల్ల, దాదాపు 2.2 లక్షల మంది కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులు, 2.7 లక్షల మంది పెన్షనర్లు డీఏ, డీఆర్ బకాయిలను అందుకుంటారు. సుమారు 55,000 మంది పోలీసు సిబ్బందికి సరెండర్ లీవ్ చెల్లింపులు అందుతాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పనులు చేసిన 19,000 మందికి పైగా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించబడతాయి. సంక్రాంతి పండుగకు ముందు ఉద్యోగులు, పెన్షనర్లకు సకాలంలో ఆర్థిక సహాయం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనివల్ల వారికి సామాజిక భద్రతతో పాటు, రావాల్సిన డబ్బులు సకాలంలో అందుతాయి. ఈ చెల్లింపులు పండుగ వేళ వారికి ఎంతో ఊరటనిస్తాయి.

## హైదరాబాద్ నగరవాసులకు అలర్ట్

మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు ట్రాఫిక్ పోలీసులు. మలక్‌పేట్ ఫైర్ స్టేషన్ నుంచి యాదగిరి థియేటర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల జరుగుతున్నందున ట్రాఫిక్‌పై ఆంక్షలు విధించారు. గురువారం (జనవరి 15 నుంచి నెల రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉన్నట్లు వెల్లడించారు. ఈ నెల రోజుల సమయంలో సైదాబాద్ వై జంక్షన్ నుంచి ఐఎస్ సదన్ వెళ్లే మార్గంలో ఒక వైపు (దోభీఘాట్ వైపు) రోడ్డు మూసివేస్తారు. నల్గొండ ఎక్స్ రోడ్, ఒవైసీ హాస్పిటల్ (డిఎంఆర్ఎల్ జంక్షన్) మధ్య ట్రాఫిక్ రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున.. ఆ మార్గంలో ప్రజలు రాకపోకలు సాగించవద్దని ట్రాఫిక్ అధికారులు సూచించారు.

**దారి మళ్లింపులు / ప్రత్యామ్నాయ మార్గాలు..**

నల్గొండ ఎక్స్ రోడ్ నుంచి సైదాబాద్ వై జంక్షన్ మీదుగా సంతోష్ నగర్, ఐఎస్ సదన్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను.. సైదాబాద్ వై జంక్షన్, డీసీపీ సౌత్ ఈస్ట్ జోన్ కార్యాలయం, సైదాబాద్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్, సరస్వతి నగర్ కమాన్, సంకేశ్వర్ బజార్, ఇండియన్ పెట్రోల్ బంక్, సింగరేణి కాలనీ, ఓనస్ రోబోటిక్ హాస్పిటల్, చంపాపేట్ మీదుగా మళ్లించారు. ఈ మార్గంలో చంపాపేట్ ఎక్స్ రోడ్ వద్ద యూటర్న్ తీసుకుని ఐఎస్ సదన్ వైపు వెళ్లాలి. కాగా, ఈ ప్రత్యామ్నాయ మార్గంలో ఫోర్ వీలర్, ఆర్టీసీ బస్సులు, భారీ సరుకు రవాణా వాహనాలకు మాత్రమే అనుమతి ఉంది. చంచల్‌గూడ నుంచి ఐఎస్ సదన్ వైపు వెళ్లే బైక్‌లు, ఆటోలను సైదాబాద్ వై జంక్షన్ వద్ద.. సైదాబాద్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్, 105 బస్ స్టాప్, రామాలయం కమాన్, లక్ష్మీ నగర్, బిస్కెట్ ఫ్యాక్టరీ, దోభీఘాట్ జంక్షన్ మీదుగా.. ఐఎస్ సదన్ ప్రధాన రహదారికి మళ్లిస్తారు. కాగా, చంచల్‌గూడ నుంచి చంపాపేట్ వైపు వెళ్లే బైక్‌లు, ఆటోలను సైదాబాద్ వై జంక్షన్, సైదాబాద్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్, 105 బస్ స్టాప్, రామాలయం కమాన్, లక్ష్మీ నగర్, వినయ్ నగర్, భారత్ గార్డెన్ మీదుగా.. ఐఎస్ సదన్, చంపాపేట్ ప్రధాన రహదారికి మళ్లిస్తారు.

**ఆర్టీసీ బస్సుల దారి మళ్లింపు..**

చాదర్‌ఘాట్ నుంచి ఐఎస్ సదన్, చంపాపేట్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను.. నల్గొండ ఎక్స్ రోడ్ వద్ద మలక్‌పేట్ గంజ్, మూసారాంబాగ్ ఎక్స్ రోడ్, గడ్డిఅన్నారం (యూటర్న్), గడ్డిఅన్నారం ఎక్స్ రోడ్, శివ గంగా థియేటర్, హనీఫియా మసీదు (సరూర్‌నగర్ లేక్), ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్, సింగరేణి కాలనీ, చంపాపేట్ మెయిన్ రోడ్ నుంచి మళ్లిస్తారు. ఎంజీబీఎస్, చాదర్‌ఘాట్ నుంచి ఐఎస్ సదన్, చంపాపేట్ వైపు వెళ్లే టీజీఎస్‌ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలను నల్గొండ ఎక్స్ రోడ్ వద్ద.. మలక్‌పేట్ గంజ్, మూసారాంబాగ్, దిల్‌శుఖ్‌నగర్, కొత్తపేట, ఎల్బీ నగర్ చౌరస్తా మీదుగా మళ్లిస్తారు.

## హెచ్ ఎం సి డాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో చక్కటి నృత్య ప్రదర్శన

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ లోని రెండవ తిరుపతి గా అభివృద్ధి చెందిన శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణ వేడుకలు ఆలయ కమిటీ వారు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ లోని హెచ్ ఎం సి డాన్స్ స్టూడియో నుంచి మాస్టర్ ఏడుకొండలు ఆధ్వర్యంలో విద్యార్థులు చక్కటి నృత్య ప్రదర్శన ఇచ్చి నారు నుత్య ప్రదర్శన చూసి భక్తులు అలరించారు. భక్తులు పెద్ద ఎత్తున శ్రీ రంగనాథ గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

# చలాన్లు సరే మరి.. మీ సంగతేంటి...!?

## మీకో రూలు..!? ప్రజలకు ఒకరులా..!?

**ట్రాఫిక్ రూల్స్ దాటితే ఏకంగా ఎకౌంటు నుండి డబ్బులు కట్ చేస్తారా..!?**

**సరే అన్ని ప్రభుత్వ పథకాలు మ్యానిఫెస్టోలో మీరు ఇచ్చిన హామీలు అలాగే ప్రజలకు అందిస్తారా..!? అందించకుంటే మీపై కూడా చలాన్లు విధించాలా? రోడ్లు గుంతలుగా పడుతుంటే వాటిపై చలాన్లు విధించాలి. ప్రజల ఖాతాల్లోకి ఆ డబ్బులు నేరుగా వేయాలి..!?**

✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలో ఏరు దాటిన దాకా ఏటి మల్లన్న ఏరు దాటాక బోడి మల్లన్న అన్నట్టుగా వ్యవహారం సాగుతోంది. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సాక్షాత్తు నేటి సీఎం రేవంత్ రెడ్డి నోట్లో పుల్లలు పెట్టి బండి పట్టుకొని 500 వసూలు చేస్తారు ఇదేం లెక్క అని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ను నిలదీసిన జ్ఞాపకం ఇంకా ప్రజలు మరిచిపోలేదు. ట్రాఫిక్ నిబంధనలు కఠిన తరం చేయాల్సిందే కానీ ఏకంగా ప్రజల అకౌంట్ల నుండి నేరుగా డబ్బులు వసూలు చేసే విధానానికి తెరలేపుతామన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను సోషల్ మీడియాలో నెటిజన్లు దుమ్మెత్తి పోస్తున్నారు. రేవంత్ రెడ్డి సీఎం గా వచ్చిన తరువాత రియల్ ఎస్టేట్ పూర్తిగా దెబ్బతినిపోయిందని, వ్యాపార లావాదేవీలు పూర్తిగా ఆగిపోయాయని ఇప్పటికే రియల్ ఎస్టేట్ వ్యాపారులు లబోదిబోమని ముత్తుకుంటున్న సందర్భం ఒకవైపు కనిపిస్తుంటే ఇంకోవైపు అభివృద్ధిలో మేము ముందుకు పోతున్నాం అని తొడలు చరిసి కొట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు సూటి ప్రశ్న వేస్తున్నారు. మీరు ట్రాఫిక్ చలాన్ల విషయంలో నేరుగా ఎకౌంట్లో నుండి డబ్బులు కట్ చేసే విధానానికి శ్రీకారం చుట్టడం శుభపరిణామమే, కానీ అలాగే మేనిఫెస్టోలో పెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు వెంటనే సమయానుకూలంగా అమలయ్యే దానికి కూడా శ్రీకారం చుట్టాలని ఎద్దేవ చేస్తున్నారు. వితంతువులకు వికలాంగులకు అలాగే నిరుద్యోగులకు రైతులకు మీరు ఇస్తామన్న హామీలన్నీ ప్రభుత్వ ఖజానా నుండి నేరుగా వాళ్ళ ఎకౌంట్లోకి డబ్బులు కచ్చితంగా వేయాలని సోషల్ మీడియాలో ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. వాస్తవానికి ట్రాఫిక్ విధివిధానాల్లో కఠిన చర్యలు తీసుకోవాలే కానీ ప్రజల ఎకౌంట్లు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి పోతే ప్రజాస్వామ్యంలో ఎవరికోసం ప్రజలు ఓటు వేశారు అర్థం కాకుండా పోతుంది. ప్రజాస్వామ్యం అంటే నిర్వచనం మారిపోతుంది. ఎంతసేపు ప్రజల ఖాతాలో నుంచి డబ్బులు ఎలా గుంజాలని చూసే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకీ ప్రవేశపెడుతున్న నియమ నిబంధనలు ప్రజల జేబుల్లో ఎంత డబ్బు ఉంది ఎంత ఖర్చు చేస్తున్నారు అన్న లెక్క మొత్తం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోకి వెళుతున్నాయి.

అసలు ప్రభుత్వాలు ఎవరికోసం పనిచేస్తున్నాయి.!?

ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం ప్రజలే ఎన్నుకొని ప్రజల కొరకు పని చేసే వారిని ప్రతినిధులుగా ఎన్నుకొనే ఆ నిర్వచనం పూర్తిగా ఇప్పుడు తీరు మారుతుంది. ప్రజలను నిట్ట నిలువునా దోపిడీ చేసే అనేక పథకాలకు జీవోలు తెప్పిస్తూ శాసనసభ సాక్షిగా ప్రజల జేబుల్లోకి చిల్లులు పెడుతున్నారు. సీఎం గారు రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగించిన రెండు సంవత్సరాల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలు ఇప్పటివరకు ప్రజలకు అందలేదని ఇంకోవైపు ఉద్యోగం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు సరైన సమయానికి జీతాలు పడట్లేదని లబోదిబోమని ఆ విషయాన్ని పక్కదారి మళ్లించడానికి సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం బాగానే పండింది. ప్రజల ఖాతాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందించే లాగున దానికి ఒక సూత్రాన్ని కనిపెట్టి ట్రాఫిక్ నియమ నిబంధన పరిధిలోనికి తీసుకువచ్చి ట్రాఫిక్ రూల్స్ ను పాటించకపోతే వెంటనే అమౌంటు కట్టు చేసే విధంగా పథక రచన చేస్తున్న రేవంత్ రెడ్డికి ఆలోచన ఎవరిస్తున్నారో ఏమో తెలియదు కానీ అలాగే నాలుగు వేలు కూడా మన వైపే చూపిస్తాయి అన్న నగ్న సత్యాన్ని ఎందుకు ఆయనకు బోధపడేలా చెప్పలేదు.





✍ కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద తన గోడును వెళ్ళబోస్తూ ఇదే ట్రాఫిక్ విధివిధానాలపై కన్నెర్ర చేసిన ఆనాటి ప్రతిపక్ష నేత నేడు ముఖ్యమంత్రిగా అధికారం తీసుకున్న తర్వాత అంతకంటే దారుణంగా ప్రజల అకౌంట్లో నుంచి డబ్బులు వసూలు చేస్తా అంటే ప్రజలు గొర్రెల కనిపిస్తున్నారా..!? తెలంగాణ రాష్ట్రంలో భూములకు విపరీతమైన ధరలు పెరగడంతో ఎక్కడికక్కడ జల్లెడ పట్టి హైడ్రా పేరుతో భూకబ్జాలు చేస్తున్న వైనం సోషల్ మీడియాలో వైరల్ కాలేదా? వాటిపై ప్రభుత్వం ఏనాడైనా ప్రశ్నలకు జవాబులు చెప్పిందా? ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనిక తప్పిన వాగ్దానాలను ప్రజలపై గుప్పించిన ఇదే ప్రభుత్వం ప్రజలను వెలగబెడతామని ఓట్లు దండుకొని ఉచిత బస్సు ప్రయాణం ఒకటి అందించి మిగతా సంక్షేమ పథకాలన్నీ అరాకూర నడిపించుకుంటూ తామేదో ఉద్ధరిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం ఒకవైపు ఉంటే ఇంకోవైపు కేసీఆర్ చేసినవి అంత అరాచకం అంటూ చెప్పుకొచ్చి వాటిపైనే పని చేయడం ఐదు సంవత్సరాల కాలంలో సగం కాలం పూర్తిగా గడిచిపోయింది. అది చాలదన్నట్టు వందల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడదామని చేస్తున్న అనేక పథకాలు చెప్పుకోవడానికి బాగానే ఉన్నా అది ఆచరణాత్మకంగా అమలయ్యేది ఎప్పుడు? ప్రజల నుంచి పీడించడమే పరమావధిగా పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వాలు అసలు ఎవరికోసం పరిపాలన చేస్తున్నట్టు? ప్రజలు మార్పు కోరి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెడితే ఈ విధంగా చేస్తారా మా అకౌంట్లో నుంచే డబ్బులు కట్ చేస్తారా అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు అస్సలు మర్చిపోవడం లేదు! ఏకంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి మేము ఓటు వేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని ఈసడింపు కూడా ప్రజల్లో నిర్మొహమాటంగా నిర్లజ్జగా కనిపిస్తోంది. రహదారులు కొంతవరకు బాగానే ఉన్నా ఇంకా తెలంగాణ రాష్ట్రంలో అనేక గ్రామాలకు రహదారి కూడా సరిగ్గా లేక ఆర్టీసీ బస్సు కూడా రాని గ్రామాలు ఉన్నాయంటే ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు కాదా..!?

తాజాగా తుంగతుర్తి మండలం శాలిగౌరారం మండలం ఇటుకుల పహాడ్ గ్రామానికి రెండున్నర కిలోమీటర్ల రోడ్డు కూడా కనీసం దిక్కు లేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న 11 సంవత్సరాల కైనా ఇంకా ఆ రోడ్డు పరిస్థితి మారకపోవడం ఆ ఊరికి బస్సు రాకపోవడం నేతల పనితీరుకు నిదర్శనం కాదా!? అంటే కనీసం రోడ్లు కూడా సరిగ్గా లేని ఈ రాష్ట్రంలో ఎంత ఫైన్ ప్రభుత్వం మీద వేయాలి ?ఆ వచ్చిన డబ్బు ప్రజల్లో ఖాతాల్లోకి ఎందుకు మీరు వేయరు? అంటూ స్పష్టంగా తెలంగాణలో నిప్పు రాసుకుంటుంది. ప్రతిపక్షంలో ఇదే ట్రాఫిక్ చలాన్ లపై మీరు మాట్లాడితే అది వ్యభిచారం అయిపోయింది. ఇప్పుడు మీరు చేస్తున్నది సంసారంలా మారిపోయిందా!? ప్రజలను వారి ఆర్థిక పరిస్థితిని ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి జీఎస్టీ పేరుతో తినే దగ్గరి నుంచి తాగే వరకు పన్నుల రూపంలో వసూలు చేస్తున్నవి చాలక ట్రాఫిక్ నియమ నిబంధనల పేరుతో ఇంకా ముక్కు పిండి వసూలు చేయడం ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు కాదా?

ట్రాఫిక్ చలాన్లపై కఠిన నిర్ణయం మంచిదే కానీ మీరు మేనిఫెస్టోలో పెట్టి ప్రజలకు ఇంతవరకు అందించని పథకాలపై మీకు ఎంత ఫైన్ వేయాలి? ఆ వేసిన ఫైను వచ్చిన డబ్బు ప్రజల ఖాతాల్లోకి మీరు ఎందుకు వేయరు? మీ లెక్క మొత్తం ప్రతి గ్రామపంచాయతీలో స్పష్టంగా ప్రజలకు అర్థమయ్యేలాగా రాష్ట్ర బడ్జెట్ పూర్తిగా తెలియపరచాలి? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎంత డబ్బును ఖర్చు పెడుతుందో ప్రతి గ్రామపంచాయతీలో లెక్క అప్పజెప్పాల్సిందే? ప్రజల కోసం పని చేస్తామని ప్రజాస్వామ్యంలో ప్రతినిధులుగా చలామణి అవుతామని ముందుకు వచ్చిన వారికి లక్షల లక్షల జీతాలు ఎందుకు అని ప్రశ్నిస్తుంది తెలంగాణ సమాజం! ఒక్కసారి ప్రజా ప్రతినిధులుగా గెలిస్తే జీవితంలో తరిగిపోని ఆస్తిని సంపాదించుకుంటున్న సందర్భాలు మనం అనేకం చూస్తూనే ఉన్నాం. అయినా ప్రజల నుంచి ఇంకా జలగల్ల పీక్కు తినడానికి ట్రాఫిక్ నియమ నిబంధనల పేరుతో ఎకౌంట్లో నుంచి డబ్బులు వెంటనే కా చేయడానికి వేసిన పథకం రాక్షస పాలనకు నిదర్శనం కాద అని నెటిజన్లు దుమ్మెత్తి పోస్తున్నారు. మీరు ట్రాఫిక్ నియమ నిబంధనలపై కఠిన నిర్ణయం తీసుకున్న మంచిదే.. కానీ మీరు మేనిఫెస్టోలో పెట్టి ప్రజలకు అందించలేని అనేక సంక్షేమ ఫలాలు అందించే విధి విధానాల్లో సమయానికి అనుకూలంగా చేయలేదు కాబట్టి మీపై కూడా ప్రజలు చలాన్లు విధించాలనే డిమాండ్ సోషల్ మీడియాలో నెటిజన్లు దుమ్మెత్తి పోస్తున్నారు. మీపై కూడా తెలంగాణ సమాజం చలాన్లు విధించాలా!? ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సోది తెచ్చుకుని ట్రాఫిక్ నియమ నిబంధనలు కఠిన తరం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు వెంటనే అందించాలి. కనీసం తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాలో అనేక గ్రామాలకు ఇంతవరకు రోడ్డు సౌకర్యం లేకుండా కనీసం ఆర్టిసి బస్సు రాకుండా ఉన్నది అంటే ఇంతకంటే సిగ్గు ఇంకొకటి ఉందా!? ఒకవైపు తెలంగాణ ప్రజల ఆర్థిక జీవన విధానం పూర్తిగా చితికి పోతున్న తరుణంలో ట్రాఫిక్ నియమ నిబంధనల పేరుతో ప్రభుత్వం ఖజానా నింపేందుకు చేసిన పథకం బాగానే పండింది కానీ అదే మీ అధికారం దించేందుకు తిప్పి కొడితే మీరు ఎక్కడ ఉంటారు? అర్థం చేసుకోండి ప్రజల కోసం ప్రజా ప్రభుత్వాలు పని చేయాలి కానీ ప్రజల్ని పిక్కు తినడానికి పథక రచన చేయకూడదు అని ఏదో గట్టి హెచ్చరిక? తెలంగాణ ప్రభుత్వం ప్రేమిస్తే భరిస్తుంది అంతేకానీ పిడిస్తాం అంటే మాత్రం బొంద పెడుతుంది తస్మాత్ జాగ్రత్త!




- చుట్టుపక్కల కొండలను తొలుస్తూ సొమ్ము చేసుకుంటున్న వైనం...
- ఎన్ని ఫిర్యాదులు చేసిన ఎంత మొత్తుకున్నా చేసేదేమీ లేదు..
- సంబంధిత అధికారులందరూ భాగస్తులే...
- ఎన్ని ఫిర్యాదులు చేసిన ఏమి చేయట్లేదంటే అర్థం ఏమిటి.

✍ జయభేరి, పెద్దారవీడు :

పెద్దారవీడు మండలంలోని కొత్తపల్లి కొండల నుండి తోకపల్లి సుంకేసుల ఎస్సీ వాసులకు కేటాయించిన వెలుగొండ పునరావాస కాలనీ నుండి మార్కాపురానికి.. గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా అధిక లోడులతో భారీ వాహనాలతో మట్టి తోలకం. రెవిన్యూ, మైనింగ్, పోలీస్ వారికి తెలిపిన ఎవరికి వారే సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు... కోట్లు ఖర్చు చేసి ఇంకా పునరావాస కాలనీకి చేరకముందే రోడ్లను, సమీప కొండలను ధ్వంసం చేస్తున్న మట్టి మాఫియా వాహనాలు. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు.

ప్రభుత్వ సంపదను మట్టి మాఫియా వారికి చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు ఏమైనా దత్తత ఇచ్చారా లేక కొమ్ము కాస్తున్నారా..? ఎన్ని ఫిర్యాదులు చేస్తే ఏం లాభం. వ్యవస్థలన్నీ ఏమయ్యో... కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుంది...



## జయభేరి జలక్

పాత ఉల్లిగడ్డలు ధర తక్కువ అయినా క్వాలిటీ బాగానే ఉంటాయట... కొత్త గడ్డే ఘాటు ఎక్కువగా ఉంటుంది రేటు కూడా ఎక్కువగానే ఉంటుంది..
ప్రభుత్వాల పాలన కూడా అంతే ఉందట. కెసిఆర్ పాలనే బాగుంది రేవంత్ రెడ్డి పాలన బాగోలేదని సోషల్ మీడియాలో నెటిజన్లు దుమ్మెత్తి పోస్తున్నారు సార్... ప్రజల కొరకు పనిచేసే ప్రభుత్వాలు పోయినాయో ఏమో... ప్రజల్ని నిట్ట నిలువునా దోచేస్తున్నారు... హ్యాప్చ్...

✍ కడారి శ్రీనివాస్

# దేశ రక్షణలో వీర సైనికుల త్యాగం అమోఘం






జయభేరి, మహబూబాబాద్ :

భారత సైన్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జనవరి 15న దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. ఈ రోజు మన దేశ భద్రత కోసం అహర్నిశలు సేవలందిస్తున్న వీర సైనికులకు కృతజ్ఞతలు తెలియజేసే ముఖ్యమైన రోజు. 1949 జనవరి 15న జనరల్ కె.ఎం. కరియప్ప భారత సైన్యానికి తొలి భారతీయ సేనాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారతీయులే సైన్యానికి నాయకత్వం వహించడం దేశానికి గర్వకారణంగా మారింది. భారత సైన్యం మన దేశ సరిహద్దులను కాపాడుతూ, శత్రు దాడుల నుంచి రక్షిస్తూ, అంతర్గత భద్రతను పరిరక్షిస్తోంది. హిమాలయాల మంచు పర్వతాల నుంచి రాజస్థాన్ ఎడారుల వరకు, అడవుల నుంచి సముద్ర తీరాల వరకు ప్రతి ప్రాంతంలో సైనికులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. తీవ్రమైన చలి, మండే ఎండ, వర్షాలు, మంచు తుఫాన్లు వంటి కఠిన వాతావరణ పరిస్థితుల మధ్య కూడా వారు వెనకడుగు వేయకుండా దేశ భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్నారు.

సైనికుల జీవితం త్యాగాలతో నిండి ఉంటుంది. వారు తమ కుటుంబాలకు దూరంగా, ప్రాణాలకు ముప్పు ఉన్న ప్రాంతాల్లో పనిచేస్తూ దేశ భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తారు. మనమంతా ప్రశాంతంగా నిద్రపోతున్న సమయంలో సరిహద్దుల్లో సైనికులు తుపాకులతో కాపలాగా ఉంటారు. వారి సేవల వల్లే మనకు నిశ్చింతగా జీవించే అవకాశం లభిస్తోంది. వారి పిల్లల పుట్టినరోజులు, పండుగలు, కుటుంబ ఆనందాలన్నింటినీ త్యాగం చేసి దేశ సేవకే తమ జీవితాన్ని అంకితం చేస్తున్నారు. కుటుంబ సభ్యులతో గడపాల్సిన విలువైన క్షణాలను కూడా వదులుకుని దేశ భద్రత కోసం పని చేయడం సైనికుల గొప్ప త్యాగాన్ని చూపిస్తుంది. ఈ త్యాగాలకు సమాజం శిరసు వంచి గౌరవం ఇవ్వాలి.

1965, 1971, కార్గిల్ వంటి యుద్ధాల్లో భారత సైన్యం చూపిన వీరత్వం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. ముఖ్యంగా కార్గిల్ యుద్ధంలో మంచు పర్వతాల్లో తీవ్ర పరిస్థితుల మధ్య పోరాడి ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ల త్యాగం దేశానికి ఎప్పటికీ గర్వకారణంగా ఉంటుంది. దేశ సరిహద్దుల భద్రత కోసం వారు చూపిన ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తాయి. యుద్ధాలే కాకుండా వరదలు, భూకంపాలు, తుఫాన్లు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో కూడా భారత సైన్యం ప్రజలను రక్షించేందుకు ముందుంటుంది. ఇళ్లలో చిక్కుకున్న ప్రజలను బయటకు తీసుకురావడం, ఆహారం, నీరు, వైద్య సహాయం అందించడం వంటి సేవలను సైనికులు నిస్వార్థంగా నిర్వహిస్తారు. ప్రాణాలకు ప్రమాదం ఉన్న పరిస్థితుల్లోనూ ప్రజలను కాపాడేందుకు ముందుకు రావడం వారి సేవాభావానికి నిదర్శనం. ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా సైనికులు పని చేస్తారు. అందుకే వారిని నిజమైన "జీవిత రక్షకులు" అని పిలుస్తారు. దేశానికి అవసరమైన ప్రతీ సందర్భంలో ముందుండి సేవ చేయడం భారత సైన్య ప్రత్యేకత. "సైనికుల రక్తమే మన జాతీయ జెండాకు రంగు" అనే మాటల్లోనే వారి త్యాగం దాగి ఉంది. వారి త్యాగాల వల్లే మనకు ఈ రోజు స్వేచ్ఛ, భద్రత, గౌరవం లభిస్తున్నాయి. సైనికులు లేకపోతే మన దేశం సురక్షితంగా ఉండదు అనే విషయం ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలి. అందువల్ల ప్రతి భారతీయుడు సైనికులను గౌరవించాలి, వారి కుటుంబాలను ఆదరించాలి, దేశభక్తిని పెంపొందించుకోవాలి. వారి సేవలను గుర్తించి కృతజ్ఞతలు తెలియజేయడం మన బాధ్యత. ఈ సందర్భంగా భారత సైనికుల సేవలను కొనియాడుతూ, "జై జవాన్ - జై భారత్" నినాదంతో వారికి ఘన నివాళులు అర్పించాలి. భారత సైన్యం మరింత శక్తివంతంగా, విజయవంతంగా దేశాన్ని కాపాడాలని ఆకాంక్షిస్తూ, ఆర్మీ డే సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయాలి.

**వరిపల్లి అనిల్ కుమార్**
రాష్ట్ర యువ నాయకులు, రాజులకొత్తపల్లీ,
నెల్లికుదురు, మహబూబాబాద్.

# అక్రమ గోవుల రవాణా.. వధ..
## మాంస విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు ఫిర్యాదు



జయభేరి, రంగారెడ్డి జిల్లా:

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలాపూర్ పోలీస్ స్టేషన్, జిహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్ మల్లాపూర్ గ్రామ పరిధిలో కొనసాగుతున్న అక్రమ గోవుల రవాణా, వధ, మాంస విక్రయాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు వ్యక్తులు రాత్రి వేళల్లో ట్రక్కుల ద్వారా గోవులను అక్రమంగా తరలించి, బాలాపూర్ స్లాటర్ హౌస్‌లో రాత్రి సమయాల్లోనే వధ ప్రక్రియను నిర్వహిస్తూ, భారీ స్థాయిలో మాంసాన్ని నగర ప్రాంతాలకు తరలించి బహిరంగంగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. వధ ప్రక్రియ సమయంలో వెలువడుతున్న తీవ్రమైన దుర్వాసన వల్ల సుల్తాన్‌పూర్ పరిసర ప్రాంతాలకు చెందిన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అక్రమ, అమానుష కార్యకలాపాలను ప్రశ్నించిన స్థానికులను ప్రాణహానీ బెదిరింపులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయడానికి ప్రజలు భయపడుతున్న కారణంగా, సమిష్టిగా ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని తెలిపారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ గోవుల రవాణా, వధ.. మాంస విక్రయాలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించకపోతే భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొంతం ప్రకాష్ రెడ్డి రామ చారీ మంగపతి నాయక్ A యాదిరెడ్డి క్యారాగారి అరవింద్ కిరణ్ రాజ్ కుమార్ సుధాకర్ వినోద్ చైతన్య పాల్గొన్నారు.

# కిరాణా షాప్ ముసుగులో
# బెల్ట్‌షాప్ దందా నిర్వాహకం

- మద్యానికి బానిసలై ఉపాధి కోల్పోతున్నామని బాధితుల ఆవేదన
- అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆబ్కారీ శాఖను కోరుతున్న బాధితులు



జయభేరి, షాద్‌నగర్ :

చటాన్‌పల్లి గ్రామ పరిధిలోని ప్రముఖ చాక్లెట్ కంపెనీ పరిశ్రమ ఆవరణ ఎదుట కిరాణా షాప్ ముసుగులో అక్రమంగా బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమ సమీపంలోనే మద్యం విక్రయాలు సాగుతుండటంతో కార్మికులు మధ్యాహ్న వేళల్లో మద్యానికి బానిసలవుతూ ఉపాధిని కోల్పోతున్నారని బాధితులు వాపోతున్నారు. ఉదయం ఇంటి నుంచి విధులకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాం. కానీ ఇటీవలి కాలంలో పరిశ్రమ ఎదుటే మద్యం సులభంగా లభిస్తుండటంతో కొందరు వ్యసనాలకు బానిసలై ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి వచ్చింది. కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ మద్యం విక్రయాల కారణంగా యువత తప్పుదారులు పట్టి పనిస్థలాల్లో అనవసర గొడవలు, అశాంతి వాతావరణం నెలకొంటోందని స్థానికులు తెలిపారు. కార్మికుల పనితీరు తగ్గిపోవడంతో పరిశ్రమ యాజమాన్యానికి కూడా నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. ఒకప్పుడు గ్రామాల్లో బెల్ట్‌షాపులు అరుదుగా ఉండేవని, కానీ ప్రస్తుతం చాలా కిరాణా షాపులలోనే మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వారు విమర్శించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఎప్పుడైనా మద్యం దొరికే పరిస్థితి ఉండటంతో గ్రామాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో తప్ప అప్పుడప్పుడు మాత్రమే దాడులు చేసే ఆబ్కారీ శాఖ, పోలీసులు తరువాత గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో అక్రమ విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు. గ్రామాభివృద్ధికి, యువత భవిష్యత్తుకు తీవ్ర ముప్పుగా మారుతున్న ఈ అక్రమ మద్యం దందాను వెంటనే అరికట్టకపోతే తీవ్రమైన పరిణామాలు తప్పవని ప్రజలు హెచ్చరిస్తున్నారు. పరిశ్రమ పరిధిలో, పనిస్థలాల సమీపంలో బెల్ట్‌షాపులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుని, నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

# యాదగిరీశుడి సేవలో ఎమ్మెల్యేలు

- మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 14:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని మేడ్చల్, మల్కాజిగిరి ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. బుధవారం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామివారి లడ్డు ప్రసాదం పాటు జ్ఞాపికను అందజేశారు.



# పండగలు సంస్కృతి సంప్రదాయాలకు చిహ్నం

- మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన శామీర్ పేట్ తహసీల్దార్ సుచరిత

జయభేరి, శామీర్ పేట్, జయభేరి 14 :

సంస్కృతి, సంప్రదాయాలకు పండగలు ప్రతీక అని శామీర్ పేట్ మండల తహసీల్దార్' సుచరిత అన్నారు. మకర సంక్రాంతి' పండుగను పురస్కరించుకుని శామీర్ పేట్ మండల ప్రజలందరికీ ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుచరిత మాట్లాడుతూ పండుగలు అంటే మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు నిలయమన్నారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో సిరిసంపదలను, సుఖసంతోషాలను నింపాలని వారు ఆకాంక్షించారు. రైతు పండించిన పంట చేతికి వచ్చే ఈ పర్వదినం, పల్లెల్లో కొత్త వెలుగులు తీసుకురావాలని కోరారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను మన ఆచార వ్యవహారాలకు అనుగుణంగా, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఇక పండుగ వేళల్లో ప్రయాణాలు చేసే వారు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, పర్యావరణ హితమైన రంగులు, దారాలను ఉపయోగించాలని సూచించారు. ఈ మకర సంక్రాంతి ప్రజల జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, ఆరోగ్యాన్ని నింపాలని కోరుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రిడలు ఎంతో ఉపయోగకరం

- యాదగిరిగుట్ట పట్టణ సిఐ బాస్కర్



జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 14:

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయని యాదగిరిగుట్ట పట్టణ సీఐ భాస్కర్ తెలిపారు. యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో కేసరి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైండ్ల సూర్య కాల రాములు స్మారక క్రికెట్ క్రీడోత్సవాల బహుమతి ప్రదానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతి సాధించిన యాదగిరిగుట్ట పోలీసు జట్టుకు కప్పుతో పాటు రూ.25,116, ద్వితీయ బహుమతి కేసరి యూత్ జట్టుకు కప్పుతో పాటు రూ.15,116 అందజేశారు. అనంతరం సీఐ బాస్కర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఉద్యోగాలు కూడా పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి గ్రామ సర్పంచ్ ఒగ్గు రవళిరాణాప్రతాప్, ఉప సర్పంచ్ చిన్నం మల్లయ్య, వార్డు మెంబర్లు కానుగు రాజీవ్, వినోద్, కేసరి యూత్ అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య, ఉపాధ్యక్షుడు పంపరి నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి నగేష్, ఎస్కే సయ్యద్, యూత్ సభ్యులు నరేష్, యాకరి అనిల్, కానుగు రాము, మహేష్, ప్రవీణ్, తాటిపాముల నరేష్, సాయి, నమిలె రఘు, కాంతు, సాయి ప్రకాష్, విక్కీ, విజయ్, మణి, ప్రవీణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# సజ్జనార్ కాంగ్రెస్ కండువా కప్పుకోవాలి

- హరీష్‌రావు

జయభేరి, హైదరాబాద్ :

మీడియాను బెదిరించే ప్రయత్నం జరుగుతోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. మీడియాను తన గుప్పెట్లో పెట్టుకోవాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేటీఆర్‌పై సురేఖ చేసిన ఆరోపణల సమయంలో చట్టం ఏమైందని హరీష్‌రావు ప్రశ్నించారు. "ఆ రోజు కూడా బాధితురాలు మహిళే కదా? అప్పుడు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు?" అని నిలదీశారు. అప్పట్లో ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే కేటీఆర్ కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. మీడియాపై ఒత్తిళ్లు పెంచుతూ, స్వేచ్ఛను అణిచివేసే ప్రయత్నాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హరీష్‌రావు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో మీడియాకు ఉన్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, కానీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

- ఐఐసిటి కాలనీలో పతంగులు ఎగరేసిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



జయభేరి, మేడిపల్లి :

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ ఐఐసిటి కాలనలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి, సంక్రాంతి వేడుకలలో భాగంగా సింగిరెడ్డి పద్మారెడ్డి పతంగులు ఎగరేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి ప్రజల జీవితాలలో కాంతులు వెదజల్లాలని, అందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్న రంగాలలో ఆదర్శవంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మా రెడ్డి బోడుప్పల్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్, మాధవ రెడ్డి, రవి, శివ శంకర్, గణేష్, పిల్లలు పాల్గొన్నారు.

# హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం




జయభేరి, హయత్‌నగర్ :

బుధవారం సుమారు 12:30 గంటల సమయంలో యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం గ్రామం, మండలానికి చెందిన, దివంగత వెంకయ్య కుమారుడు (55), వృత్తిరీత్యా చేనేత కార్మికుడైన, బీసీబి (పద్మశాలి) కులానికి చెందిన గంజి అశోక్, తన కుమారుడు ఉమాకాంత్‌తో కలిసి TS07EK0177 నంబర్ గల పల్సర్ మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్నాడు. మోటార్ సైకిల్‌ను ఉమాకాంత్ నడుపుతున్నాడు. వారిద్దరూ మునగనూర్ నుండి తమ స్వగ్రామానికి NH65 సర్వీస్ రోడ్డు మీదుగా పెద్దఅంబర్‌పేట వైపు ప్రయాణిస్తున్నారు. వారు సీతారాంపురం కమాన్ సమీపంలోకి చేరుకోగానే, TG09AKT/R9363 నంబర్ గల మరో సుజుకి యాక్సెస్ మోటార్ సైకిల్ వచ్చి వారిని ఢీకొట్టింది. ఈ ఢీకొన్న ఘటనలో గంజి అశోక్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించాడు.

# కుటుంబ సమేతంగా తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనం

- యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టీఏ మెంబర్ ఆకుల నర్సింహా



జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 14:

తిరుమల వేంకటేశ్వరస్వామి వారి సేవలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టీఏ మెంబర్ ఆకుల నర్సింహ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని తిరుమల వేంకటేశ్వరస్వామి వేడుకున్నారు. ప్రజలందరికీ సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.




## పారిశుధ్య సిబ్బందికి సంక్రాంతి చిరు కానుకను అందజేసిన ఉప సర్పంచ్

జయభేరి, తుర్కపల్లి, జనవరి 14 :

తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సోమల వెంకటేశం ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ సంక్రాంతి పండుగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో వారి పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి కష్టానికి గుర్తింపుగా పండుగ సందర్భంగా చిరుకానుకను అందజేయడం ఆనందంగా ఉందని అన్నారు. పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులో కూడా వారికి అవసరమైన సహాయ సహకారాలను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోయిని అరవింద్, షేక్ నజీర్, జాన్సన్, నాయకులు కోట జహంగీర్, బొల్లారం జగదీష్, బండారి శ్రీను, రొయ్యల మధు పాల్గొన్నారు.

## పార్ధివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్



జయభేరి, తుర్కపల్లి, జనవరి 14 :

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాళ్ల బండి సుగ్రీవ చారి తండ్రి రాళ్ల బండి నరసింహాచారి మరణించడంతో ఆయన పార్ధవదేహానికి గ్రామ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాంగల పవనిత బాలకృష్ణ, గుంటి శ్రీశైలం, జూపల్లి గౌరీనాథ్, జూపల్లి కనకరాజు, జాగిల్లపురం సతీష్, దాసరి శ్రీశైలం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం



జయభేరి, తుర్కపల్లి, జనవరి 14 :

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కల్యాణోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు వేదమంత్రో చరణాలతో స్వామివారి కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని కల్లూరి జగన్మోహన్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు రమాకాంత్ శర్మ, సర్పంచ్ కర్రే మాధవి కరుణాకర్, వార్డు సభ్యులు కొడపాక అక్షిత, నారా నాగరాజు, పల్లెపాటి అనిల్, గుంటి లావణ్య, గ్రామస్తులు సతీష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, వేణు రెడ్డి, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కర్రె ఉపేందర్, కర్రె రాజకుమార్, వేముల దశరథ, వెంకట నరసింహారెడ్డి, చిలువేరు రవి, చంద్రహాస్, గుంటి మహేష్, వాసుదేవ రెడ్డి, కొడపాక నరసింహులు, శంకర్, పల్లెపాటి కరుణాకర్, బోయిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తీదేడు గ్రామ అభివృద్దే మా లక్ష్యం

- ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, తీదేడు గ్రామ సర్పంచ్



జయభేరి, చింతపల్లి :

గ్రామ అభివృద్దే మా లక్ష్యమని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ అన్నారు.బుధవారం తీదేడు స్టేజి వద్ద నుండి గ్రామానికి వెళ్ళే రహదారి లో ఇరువైపుల వాహన దారులకు అడ్డంగా ఉన్న చెట్లను జె.సి.బితో తొలగిస్తున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్,మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్ రెడ్డి,ధరణిపతి రమణారావు,పి.ఏ.సి.యస్ మాజీ డైరెక్టర్ తిరుమణి పాపయ్య,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి,మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్ ముదిరాజ్,మర్ల యాదయ్య,సివర్ల పర్వతాలు యాదవ్,బిఆర్ఎస్ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్,మొరుపోజు లక్ష్మిపతి,మగ్రు జనార్ధన్ రావు,వీరమల్ల వెంకటయ్య,సిమర్ల ఆంజనేయులు,మాధగోని మోహన్ గౌడ్,మునగాల అశోక్,ఉడుత చిన్న వెంకటయ్య,ఆమనూరి కుమార్,మిత్ర పక్షాల నాయకులు ఇడబోయిన శ్రీను,బెక్కం సాయి కుమార్, గ్రామస్తులు సందె బిక్షం,తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా లక్షపుష్పార్చన



జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 14 :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి లక్షపుష్పార్చనను శాస్త్రోక్తంగా నిర్వహించారు. బుధవారం ఏకాదశిని పురస్కరించుకొని ఆలయం స్వామివారికి లక్షపుష్పార్చనను నిర్వహించారు. స్వామి,అమ్మవార్లను పట్టువస్త్రాలు, బంగారు, వజ్రవైఢూర్యాలతో అలంకరించి ప్రధానాలయ ముఖ మండలంలో అధిష్టింపజేశారు. అనంతరం సుగంధ పరిమళ పుష్పాలతో లక్ష పుష్పార్చనను శ్రీపాంచరాత్రాగమానుసారం అర్చకులు నిర్వహించగా, భక్తజనులు తరలివచ్చిన స్వామి, అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

**యాదగిరీశుడికి నిత్యపూజలు..**

శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారికి నేత్రపర్వంగా నిత్య పూజలు కొనసాగుతున్నాయి. బుధవారం తెల్లవారు జామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం,నిత్యకల్యాణం, నిత్యబ్రహ్మోత్సవం,వెండి జోడి సేవ, స్వర్ణ పుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**శ్రీనారసింహుడి నిత్యరాబడి..**

శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి నిత్యరాబడిలో భాగంగా బుధవారం రూ.19,46,168 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.57,700,బ్రేక్ దర్శనం ద్వారా రూ.1,74,900, వీఐపీ దర్శనం ద్వారా రూ.2,25,000, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.2,79,000, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.55,000, ప్రసాద విక్రయం ద్వారా రూ.8,22,270,కల్యాణకట్ట ద్వారా రూ.46,000తో పాటు వివిధ శాఖలు,పాతగుట్ట ఆలయం ద్వారా ఆలయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

**యాదగిరీశుడి సేవలో..**

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని గంగోత్రి పీఠాధిపతి శ్రీనారాయణతీర్థ స్వామిగల్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేణుక యారా కూడా కుటుంబ సమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా,ఆలయ అధికారులు స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.







## యువత అన్ని రంగాల్లో రాణించాలి బొడ్డుపల్లి కృష్ణ

జయభేరి, కొండమల్లేపల్లి :

యువత అన్ని రంగాల్లో రాణించాలని దేవరకొండ బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ బిఆర్ ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది అని ఆయన అన్నారు. క్రీడలలో రాణించాలని ఆయన సూచించారు.యువతకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కావాటి వెంకటేష్,పిల్లి పరమేష్,పంది హరికృష్ణ,పంది శ్రీరాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో భోగి మంటలు



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి మంటలు కార్యక్రమం నిర్వహించినారు. అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నీలోని చెడును అగ్నికి అహుతి చెయ్యడమే భోగి పండుగ, ఎప్పుడు సూర్యుని వలె లక్ష్యంవైపు నడవడమే సంక్రాంతి పండుగ, సృష్టిలో కల సకల ప్రాణులను ప్రేమించడమే కనుమ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు, కార్యదర్శి బేలిదే రవీందర్, కోశాధికారి పందిరి వెంకన్న, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పందిరి జ్యోతి, కార్యదర్శి బెజవాడ మల్లేశ్వరి, కోశాధికారి ఆలంపల్లి శిరీష ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను అదుపులోకి తీసుకోవడం దారుణం

- సంక్రాంతి పర్వదినాన జర్నలిస్టులను ఎలాంటి ముందస్తు సమాచారం.. నోటీసులు లేకుండా అదుపులోకి తీసుకోవడం దారుణం
- టియుడబ్ల్యూజే (ఐజేయు) తెలంగాణ రాష్ట్ర మాఫిషియల్ వెల్ఫేర్ జర్నలిస్ట్ కమిటీ కన్వీనర్ జి శ్రీనివాస్

జయభేరి, షాద్ నగర్, జనవరి 14 :



సంక్రాంతి పర్వదినాన జర్నలిస్టులను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా నోటీసులు లేకుండా అదుపులోకి తీసుకోవడం దారుణం... అది కూడా అర్ధరాత్రి సమయంలో ఎన్నో సందర్భాలలో ప్రజల పక్షాన నిలబడి పోరాడిన ముగ్గురు జర్నలిస్టులను అదుపులోకి తీసుకోవడం శోచనీయం.. నిబంధనల ప్రకారం వ్యవహరిస్తే ఎవరికైనా సరే కానీ ఎలాంటి నోటీసులు లేకుండా సెర్చ్ వారెంట్ లేకుండా వ్యవహరించడం అధికారాలకు తగదు. ప్రభుత్వం తక్షణమే స్పందించి విచారణ జరిపించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని మఫిషియల్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ అన్నారు. అర్ధరాత్రి సమయంలో ఎన్నో సందర్భాలలో ప్రజల పక్షాన నిలబడి పోరాడిన ముగ్గురు జర్నలిస్టులను అదుపులోకి తీసుకోవడం శోచనీయం.. నిబంధనల ప్రకారం వ్యవహరిస్తే ఎవరికైనా సరే కానీ ఎలాంటి నోటీసులు లేకుండా సెర్చ్ వారెంట్ లేకుండా వ్యవహరించడం అధికారూలకు తగదని ప్రభుత్వం తక్షణమే స్పందించి విచారణ జరిపించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులు, వార్త సంస్థ గాని నిరాధారమైన, అసత్య వార్త కథనాలు రాస్తే ఆ విషయంలో ఖండన కోరుకోవచ్చు.. అప్పటికీ వారు స్పందించకపోతే చట్ట పరమైన చర్యలు తీసుకోవచ్చు కానీ, ఇలా అర్ధరాత్రి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జర్నలిస్టులను అరెస్టు చేయడం సరైంది కాదు! ఎన్టీవీ జర్నలిస్టులు దొంతు రమేష్, పరిపూర్ణ చారి, సుధీర్ జర్నలిజంలో కొనసాగుతున్న సీనియర్ జర్నలిస్టులు. వీరి అరెస్టును ఖండిస్తున్నాం. అర్ధరాత్రి పూట తీవ్రవాదుల్లా అరెస్టు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదు. వెంటనే ప్రభుత్వం అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు.

# బీజేపీలో చేరిన మజీద్ పూర్ గ్రామ యువకులు

- కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడింది - అలియా బాద్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొరివి కృష్ణ..
- బిజెపిని సంస్థాగతంగా బలోపేతం చేయాలి - కొరివి కృష్ణ

జయభేరి, శామీర్ పేట్, జయభేరి 14:



ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. అలియా బాద్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొరివి కృష్ణ మరియు ప్రధాన కార్యదర్శి తుంకి భాస్కర్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా బీజేపీ రూరల్ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ సమక్షంలో మజీద్ పూర్ గ్రామానికి చెందిన సుమారు 100 మంది బిజెపి నాయకులు ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపి గూటికి చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అలియా బాద్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొరివి కృష్ణ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం కేవలం బిజెపి అని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఆరోపించారు. గ్రామ స్థాయిలో బీజేపీని బలోపేతం చేస్తూ వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని వారు పిలుపు ఇచ్చారు. కాగా బీజేపీ లో చేరిన వారిలో ఎం.లక్ష్మారెడ్డి, ఎం. గోవర్ధన్ రెడ్డి, రాజబాబు, హన్మంతరావు, నర్సింహా రావు, మధుసూధన్ రెడ్డి, రామకృష్ణ, సందీప్ రెడ్డి, నరేష్, గంగిరెడ్డి, సుభాష్ రెడ్డి, అక్షిత్, జ్ఞానేశ్వర్, అభినవ్, ఆనంద్, పంకజ్, యశ్వంత్, వరగణేష్, అశ్విన్, గౌతమ్, సుహాస్, లోకేష్, రఘు, సునీల్, లు ఉన్నారు. కాగా ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వంగరి హృదయ్ కుమార్, యువ నాయకులు వర ప్రసాద్ రెడ్డి, బోయిని శివ, సీనియర్ నాయకులు జి, మహేష్, నక్క సత్యనారాయణ, వి. బిక్షపతి, కె, రమేష్, అబ్బగొని శ్రీశైలం గౌడ్, నక్క నరేందర్ గౌడ్, తుంకి రమేష్, శాంతారావు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా గోదాదేవి కళ్యాణం

- నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు
- క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామికి పరమ భక్తుడైన దేశం నారాయణ గౌడ్ రాజబొల్లారం సర్పంచ్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన 2013 నుంచే కళ్యాణ మహోత్సవం



**జయభేరి, మేడ్చల్ :**

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి గన్ పూర్ శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా గోదాదేవి కళ్యాణాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజబొల్లారం మాజీ సర్పంచ్ దేశం నారాయణ గౌడ్ దంపతులు మహోత్సవానికి కావలసిన ఏర్పాట్లతో పాటు కళ్యాణాన్ని జరిపించారు. అర్చకుల మంత్రోచ్చరణల మధ్య నిర్వహించిన కళ్యాణంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు అనంతరం నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు సుమారు 500 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామికి పరమ భక్తుడైన దేశం నారాయణ గౌడ్ రాజ బొల్లారం సర్పంచ్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన 2013 నుంచే కళ్యాణ మహోత్సవం తో పాటు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా భావించి తాను కనిపెట్టిన ఏ కార్యమైనా సత్ఫలితాలను ఇవ్వడంతో పాటు ఆయురారోగ్యాలను స్వామి ప్రసాదిస్తాడని పేర్కొన్నారు. రాజ బొల్లారం, గన్ పూర్, అక్బర్జాపేట్ గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికి తనవంతు గురించి చేస్తున్నట్లు తెలిపారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**జయభేరి, తుర్కపల్లి, జనవరి 14 :**



తుర్కపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ సోమల వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రభుత్వ విప్ ప్రత్యేక దృష్టి సారించారని, అన్ని రంగాల్లో గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని తెలిపారు.

గ్రామంలో ఎవ్వరికి ఏ సమస్య ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, వార్డు సభ్యులు అరవింద్, షేక్ నజీర్ ,కోట జాన్సన్, నాయకులు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, బోరెడ్డి హనుమంత రెడ్డి, పత్తిపాటి హనుమంతరావు, బొల్లారం జగదీష్, కూరెళ్ల బాలకృష్ణ, అరిగే మైపాల్, పాముల వెంకటేశం, రాజు, కసిర బోయిన గోపాల్, రొయ్యల మధు, ఆకుల వెంకటేష్, పాల్గొన్నారు.

**నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన సర్పంచ్....**

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ను సర్పంచ్ బొత్త రాములు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, నాయకులు సాగరాజు, సిరిగిరి వెంకటేష్, గణేష్, జూపల్లి తిరుపతి, కుకుట్ల ఇస్తారి, కలకొండ సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అభీ గౌడ్ జన్మదిన వేడుకలు

**జనగాం, జనవరి 14:**



తెలంగాణ రాష్ట్ర బీసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర బీసి కమీషన్ సభ్యులు బాలలక్ష్మి జనగాం జిల్లా ఆర్టీఏ మెంబర్ అభీగౌడ్ కలిశారు. బుధవారం హైద



రాబాద్ లోని రాష్ట్ర బీసి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ నివాసంలో జనగాం జిల్లా ఆర్టీఏ మెంబర్ అభీగౌడ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా జనగాం జిల్లా ఆర్టీఏ మెంబర్ అభీగౌడ్ కు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర బీసి కమీషన్ సభ్యులు బాలలక్ష్మి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**ఘనంగా అభీ గౌడ్ జన్మదిన వేడుకలు**

జనగాం పట్టణంలోని జనగాం జిల్లా ఆర్టీఏ మెంబర్ అభీ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

జనగాం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి అభీ గౌడ్ కేక్ ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు బాణా సంచాలు పేల్చి అభీ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- చింతకుంటతండా ప్రీమియర్ లీగ్ సీజన్ 2
- విజేతలుగా హైదరాబాద్ జట్టు.. రన్నర్ గా చెన్నై జట్టు..

**జయభేరి, షాద్ నగర్, జనవరి 14 :**



గిరిజన తండాల్లోని యువత శారీరకంగా దృఢంగా ఉంటారని అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం చింతకుంట తండాలో ముగిసిన చింతకుంట తండా ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ముగింపు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విన్నర్ గా నిలిచిన హైదరాబాద్ టీంకు మొదటి బహుమతి చెన్నై టీంకు రెండవ బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.... జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు క్రీడల్లో రాణించే వారికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు హఫీజ్, సర్పంచ్ దేవి రామ్ చరణ్, గ్రీన్ చాలెంజ్ మండల కోఆర్డినేటర్ వినోద్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు ఈట గణేష్, వెంకటేశ్వర్ రెడ్డి, మాన్య నాయక్, చింతకుంట తండా మాజీ సర్పంచ్ హరినాయక్ తండా యువ నాయకుడు ఆకాష్ నాయక్, చందు నాయక్ ,నర్సింలు, మోనాచారి, నరేష్, గోవింద్, చందర్, కృష్ణ, రాహుల్ , తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల స్థావరంపై పోలీసుల మెరుపు దాడి



సిర్పూర్ (టి) మండలం మాకిడి గ్రామ శివారుల్లో బుధవారం కోడి పందాలు ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి మూడు కోళ్లు, 4100 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. కోడి పందాలు ఆడటం చట్టవిరుద్ధమని, ప్రజలు ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సిర్పూర్ (టి) ఎస్ఐ సురేష్ హెచ్చరించారు. పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.



# సాయిపేట శ్రీనివాస్ కు సంక్రాంతి శుభాకాంక్షలు

**జయభేరి, మేడ్చల్ :**

సంక్రాంతి పండుగ సందర్భంగా గుండ్లపోచంపల్లి డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షుడు కావలి భాస్కర్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసి సాయిపేట శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా సాయిపేట శ్రీనివాస్ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ అధ్యక్షుడు కావలి భాస్కర్, ఎస్సి సెల్ అధ్యక్షుడు బానుచందర్, మలిగే కిషన్, ప్రవీణ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ ఎం సి డాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో చక్కటి నృత్య ప్రదర్శన



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ లోని రెండవ తిరుపతి గా అభివృద్ధి చెందిన శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణ వేడుకలు ఆలయ కమిటీ వారు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ లోని హెచ్ ఎం సి డాన్స్ స్టూడియో నుంచి మాస్టర్ ఏడుకొండలు ఆధ్వర్యంలో విద్యార్థులు చక్కటి నృత్య ప్రదర్శన ఇచ్చి నారు నుత్య ప్రదర్శన చూసి భక్తులు అలరించారు. భక్తులు పెద్ద ఎత్తున శ్రీ రంగనాథ గోదాదేవి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు.

# అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర ప్రజలకు ఉద్దేశించి విడుదల చేసిన లేఖ నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి అందజేసిన విద్యుత్ అధికారులు. విద్యుత్ రంగంలో తీసుకున్న సంస్కరణలు, 24/7 నిరంతర విద్యుత్ సరఫరా, 1912 కాల్ సెంటర్ సేవల విస్తరణ, హై కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి చర్యలు ప్రజలకు మరింత మేలు చేకూర్చనున్నాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా పరిశ్రమలు, వ్యవసాయం, గృహ వినియోగదారులకు లాభం చేకూరుతుందని బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.



# కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ సేవలు చిరస్మరణీయం

**జయభేరి, తుర్కపల్లి, జనవరి 14:**

కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ పేద ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, దత్తాయపల్లి సర్పంచ్ జేరిపోతుల కర్ణాకర్ లు అన్నారు. బుధవారం దత్తాయపల్లి గ్రామంలో కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ 34వ వర్ధంతి సందర్భంగా గ్రామ కార్యదర్శి దార్ల దుర్గయ్య అధ్యక్షతన స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూస్వాములకు పెత్తందారులకు ఎదురు తిరిగి రైతు కూలీలకు పేద ప్రజల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం గ్రామంలో ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు చీరలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఎరుకల లింగమ్మ, శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, వెంకటేష్ గౌడ్, తెలంగాణ సారధి కళాకారుడు ఎండి జహంగీర్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొక్కొండ లింగయ్య, నాయకులు వీసం రాజయ్య, గుగులోతు శత్రు నాయక్, గుంటి మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గాలిపటాల పండుగ



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 14 :**

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, అన్ని గ్రామాల్లో గాలిపటాల పండుగను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ వైష్ణవి ట్యుటోరియల్స్ నిర్వాహకులు కూరెళ్ల కల్పనా నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులు గాలిపటాలను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్ లో ఎస్సై తక్యుద్దీన్, ఆధ్వర్యంలో పోలీసులు పతంగుల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా మాంజాను వాడకుండా సాధారణ దారంతో పతంగులు ఎగర వేసుకొని, పర్యావరణానికి మేలు చేయాలని అన్నారు. పిల్లలు మేడల మీద పతంగులు ఎగురు వేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని అన్నారు.

# గడప గడపకు మన సర్పంచ్



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 14 :**

తుర్కపల్లి మండలం జేతురామ్ తండ లో గడప గడపకు మన సర్పంచ్ అనే కార్యక్రమానికి సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లప్పుడు ఎలాగైతే ప్రజల వద్దకు గడపగడపకు వెళ్లి అడుగుతున్నట్లు, ఓట్లు వేసిన ప్రజల యొక్క సమస్యలను కూడా తెలుసుకోవడానికి గడప గడపకు వెళ్లి వాళ్ళ సమస్యలను తెలుసుకుంటూ అక్కడే అధికారులకు ఫోన్ చేసి వాటి యొక్క పరిష్కార దిశగా కొత్త కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. వారంలో ఒక్కొక్క తండాకు ఒక్కొక్క రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు ఎంతో సంతోషిస్తున్నట్లు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, తండావాసులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- అంకిత రవి నాయక్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



**జయభేరి, మేడ్చల్ :**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మలోత్ రవి నాయక్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాజాబొల్లారం తండా లో మాజీ ఎంపిటిసి మలోత్ అంకిత రవి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ అట్టహాసంగా సాగింది. ఈ టోర్నమెంట్ లో ఐదు జట్టులు పాల్గొనగా మొదటి స్థానంలో పవన్ జట్టు గెలుపొందింది. విజేతలకు రూ.5 వేల ప్రోత్సాహక నగదు ట్రోఫీ బహుబతి అందజేశారు. అనంతరం మలోత్ రవి నాయక్ మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలోత్ సాయికుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# నవీన్ పొలిశెట్టి కామెడీతో మ్యాజిక్ చేశాడా.. మూవీ హిట్టా..? ఫట్టా..?

ఇన్ సార్ట్‌లో అనగనగా ఒక రాజు కథ గురించి చెప్పాలంటే.. ఊర్లో జమిందారీ వంశంలో పుట్టిన రాజు అలియాస్ నవీన్ పొలిశెట్టి పూర్తి అప్పుల్లో ఉంటాడు. తాత చేసిన పనుల కారణంగా ఆస్తులన్నీ పోగొట్టుకున్నా.. ఉన్నట్టు కటింగ్ ఇస్తూ కాలం గడిపేస్తుంటాడు. అలాంటి రాజు కొన్ని పరిస్థితుల వల్ల.. డబ్బున్న అమ్మాయిని చూసి పెళ్లి చేసుకోవాలని.. ఫిక్స్ అవుతాడు. ఈ క్రమంలోనే పక్కూరు భూపతి రాజుగారి కూతురు చారులత అలియాస్ మీనాక్షి చౌదరి రాజు లైఫ్‌లోకి వస్తుంది. ఆమెను చూసి ప్రేమలో పడతాడు రాజు. ప్లాన్ చేసి మరీ పెళ్లి చేసుకుంటాడు. కానీ ఆ తర్వాత జరిగిన పరిణామాలు రాజును చిక్కుల్లో పడేస్తాయి. ఆ తర్వాత ఏం జరిగింది. రాజు లైఫ్ ఎలాంటి టర్న్ తీసుకుంది. అనేది రిమైనింగ్ కథ.కథ పాతదే.. కానీ వండే విధానంలో ఎంటర్‌టైన్మెంట్‌ను యాడ్ చేసి.. డిలీషియస్‌గా వడ్డించే ప్రయత్నాన్ని ఈమధ్య ఎక్కువగా చేస్తున్నారు మన టాలీవుడ్ మేకర్లు. అనగనగా రాజు విషయంలోనూ డైరెక్టర్ మారి కూడా అదే చేశాడు. ఊర్లో రాజు కాని రాజు..! ఆ రాజుకు కష్టాలు..! రిచ్ లైఫ్ కోసం ప్రయత్నాలు..! అందుకు పెళ్లే షార్ట్ కట్ అని అనుకోడాలు..ఆ తరువాత జరిగన పరిణామాలు..! ఇలా పాత టెంప్లేట్‌నే తీసుకున్నాడు డైరెక్టర్ మారి. అయితే దానికి నవీన్ పొలిశెట్టి అనే ఎంటర్‌టైనర్‌ను జోడించి.. పంచ్‌లతో.. ప్రాసలతో.. కొట్టొచ్చే తెలుగు నేటివిటీతో.. తన సినిమాను పర్‌ఫెక్ట్‌గా ప్యాక్ చేశాడు. అందులో సక్సెస్ కూడా అయ్యాడు.

# అలాంటి నటుడ్ని నా లైఫ్‌లో చూడలేదు..



చిన్నప్పటి నుంచి నటిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా సూపర్ స్టార్ ఇమేజ్‌తో దూసుకుపోతున్నారు మహేశ్ బాబు. ప్రజంట్ ఆయన రాజమౌళి దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మక చిత్రంలో నటిస్తున్నారు. అయితే గతంలో మహేశ్ ఓ చిన్న నటుడి గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. అతని నటనా సామర్థ్యాన్ని కొనియాడిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఖలేజా సినిమాను పుణెలో చిత్రీకరిస్తూ ఉండగా.. ఓ పాటకు సంబంధించిన ఎమోషనల్ మూమెంట్ క్యాప్చర్ చేసే సందర్భంలో చైతన్య అనే యాక్టర్ తన అద్భుతమైన నటనతో మహేశ్‌ను ఆకట్టుకున్నాడు. ఒక భావోద్వేగ దృశ్యంలో అతను మహేశ్ చేతిని పట్టుకొని ఏడవాల్సి ఉంది. షాట్ సెట్ చేసి, గ్లిజరిన్ తెమ్మని మహేశ్ మూవీ యూనిట్‌కు సూచించారట. చైతన్య నవ్వుతూ తనకు గ్లిజరిన్ అవసరం లేదని చెప్పారట. ఇది విన్న మహేశ్ ఆశ్చర్యపడి, చైతన్య సామర్థ్యంపై కొంత సందేహాన్ని వ్యక్తం చేశారట. ఇతనేంటి ఓవరాక్షన్ చేస్తున్నాడని మనసులో అనుకున్నారట. అయితే సీన్ స్టార్ చేసి.. మ్యూజిక్ ప్రారంభం కాగానే, చైతన్య కళ్ల నుంచి నిజమైన కన్నీళ్లు అప్రయత్నంగా కారాయి. ఆయన గ్లిజరిన్ సహాయం లేకుండానే అత్యంత సహజంగా ఏడ్చి, సన్నివేశానికి ప్రాణం పోశారు. ఈ సంఘటనను చూసిన మహేశ్.., "నేను అలాంటి నటుడిని ఇంతకు ముందు ఎప్పుడూ చూడలేదు. అది షాకింగ్‌గా ఉంది, నమ్మశక్యం కాని నటన" అని పేర్కొన్నారు. ఆయన ప్రతిభ అందరినీ ఆశ్చర్యపరిచిందని ఆయన తెలియజేశారు. అయితే మహేశ్‌తో పాటు చిత్ర యూనిట్‌ను, ఆడియెన్స్‌ను ఇంతలా ఇంప్రెస్ చేసిన ఈ నటుడు ఆ తర్వాత కాలంలో ఎందుకో తెరమరుగు అయ్యారు.

# వాష్‌రూమ్‌లో కూర్చుని ఏడ్చేదాన్ని..



రీతూ చౌదరి.. రీసెంట్ డేస్ లో బాగా వినిపించిన పేరు ఈ అమ్మడిదే.. పలు వార్తల్లో నిలిచింది. అలాగే బిగ్ బాస్ సీజన్ 9లో పాల్గొంది. బిగ్ బాస్ హౌస్ లో డిమాన్ పవన్ తో ప్రేమాయణం నడిపి సందడి చేసింది. మేము కేవలం ఫ్రెండ్స్ మాత్రమే అని చెప్పినప్పటికీ బయట మాత్రం ఈ ఇద్దరి మధ్య సంథింగ్ సంథింగ్ అంటూ రకరకాల వార్తలు వచ్చాయి. ఈ ఇద్దరి పై ఓ రేంజ్ లో మీమ్స్, ట్రోల్స్ వచ్చాయి. టీవీ షోల్లోనూ ఈ ఇద్దరూ ప్రేమలో ఉన్నట్టే చూపించడంతో చాలా మంది ఈ ఇద్దరూ ప్రేమలో ఉన్నారని ఫిక్స్ అయ్యారు. ఇక బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చి రకరకాల టీవీ షోలు, ఇంటర్వ్యూల్లో పాల్గొంటుంది ఈ ముద్దుగుమ్మ. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకుంది. తమకు బంధువులు ఎవ్వరూ లేరు అని.. తనపై వచ్చిన కామెంట్స్ కు తన తల్లి ఎంతగానో బాధపడింది అని ఎమోషనల్ అయ్యింది రీతూ చౌదరి. హౌస్ నుంచి బయటకు వచ్చాక, తన గురించి ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. నువ్వు ఏదో ఆశించి నన్ను నాశనం చేయాలనుకుంటే, అది కుదరదు. కర్మను నమ్ముతాను, అది కచ్చితంగా తిరిగి వస్తుంది అని చెప్పుకొచ్చింది రీతూ చౌదరి. సోషల్ మీడియాపై తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, ఇష్టం వచ్చినట్లు మీమ్స్ సృష్టించడం, బ్యాడ్ కామెంట్స్ చేయడం ఒకవైపు, మళ్ళీ బయట కలిస్తే రీతక్కా, నేను పెద్ద ఫ్యాన్ అక్క అని అంటుంటారు. ప్రేమ పేరుతో మోసం చేసే వారి గురించి మాట్లాడుతూ, 'అమ్మాయి కన్నీళ్లు చూసినవాడు ఏదో ఒక రోజు దారుణమైన పరిస్థితిలో ఉంటాడు.

# వచ్చిన డబ్బులన్నీ దానికే ఖర్చు చేశా..



జబర్దస్త్ ద్వారా కేవలం నటులు మాత్రమే కాదు యాంకర్స్ కూడా మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. అనసూయ, రష్మీ గౌతమ్ లాంటి వారు మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ కామెడీ షో ద్వారానే.. అలాగే ఆ మధ్య జబర్దస్త్ ద్వారా యాంకర్‌గా మారింది ఓ ముద్దగుమ్మ ఆమె సౌమ్య రావు. సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి సౌమ్య రావు. ఇక జబర్దస్త్ ద్వారా ఈ అమ్మడు మంచి గుర్తింపు తెచ్చుకుంది. యాంకర్ గా చేసింది కొన్ని రోజులే కానీ తన మాటలతో , చలాకీతనంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ఇక జబర్దస్త్ నుంచి బయటకు వచ్చిన తర్వాత పలు టీవీ షోల్లో పాల్గొంది. గతంలో డబ్బులు బాగానే వచ్చాయని, కానీ ప్రస్తుతం ఛానెల్ యాక్టివ్‌గా లేనందున ఎలాంటి రెవెన్యూ రావడం లేదని తెలిపింది. తన నెలవారీ ఖర్చుల గురించి చెప్తూ.. తాను 5 వేలు, 10 వేల రూపాయలతో కూడా బ్రతకడం తెలుసని చెప్పుకొచ్చింది. ఒక సాధారణ ఆర్టిస్ట్‌కు నెలకు 3040 వేల రూపాయలుంటే సరిపోతుందని, తాను కూడా అంతే ఖర్చు చేస్తానని ఆమె తేల్చి చెప్పింది. ఖరీదైన పార్లర్‌ల వైపు తాను వెళ్ళనని, తమది ఒక నార్మల్ మిడిల్ క్లాస్ కుటుంబమని తెలిపింది. తాను ప్రస్తుతం ఒక చిన్న అద్దె ఇంట్లో నివసిస్తున్నానని, సొంత ఇల్లు కూడా లేదని స్పష్టం చేశారు. ఇన్ని సంవత్సరాలుగా పరిశ్రమలో ఉన్నా సొంత ఇల్లు ఎందుకు తీసుకోలేకపోయారు అని అడగ్గా, జబర్దస్త్ కు ముందు సీరియల్స్ చేసినప్పుడు వచ్చిన డబ్బులన్నీ తన కాస్ట్యూమ్స్, నెలవారీ ఖర్చులకే సరిపోయేవని, పెద్దగా సేవింగ్స్ లేవని తెలిపింది.

# మొన్నటివరకు స్టార్ హీరోయిన్.. ఇప్పుడు పవర్ ఫుల్ ఐపీఎస్ ఆఫీసర్..




యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్ష దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షలలో ఒకటి. IAS, IPS వంటి ప్రతిష్ఠాత్మకమైన ఉద్యోగాలను అందుకోవడానికి లక్షలాది మంది రేయింబవళ్లు కష్టపడతారు. అలాంటిది ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు యూపీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యింది. క్లిష్టమైన పరీక్షలో తొలి ప్రయత్నంలోనే విజయం సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు లేడీ సింగంగా దేశవ్యాప్తంగా మన్ననలు అందుకుంటోంది.

సాధారణంగా ఇంట్లో ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లు ఉంటే పిల్లలు కూడా అదే దారిలోనే వెళతారు. కానీ ఈమె కొంచెం డిఫరెంట్ రూట్ లో వెళ్లింది. ఇంట్లో తండ్రి ఐఏఎస్ అధికారిగా ఉన్నప్పటికీ సివిల్ సర్వీసెస్ వైపు చూడలేదు. చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తి పెంచుకుంది. డ్యాన్స్ లోనూ ట్రైనింగ్ తీసుకుంది. ఆ తర్వాత సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. కొన్ని సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. కానీ జీవితంలో ఇంకా ఏదో సాధించాలనుకుంది. సినిమాలు చేస్తూనే ఉన్నత చదువులు అభ్యసించింది. సోషియాలజీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసింది. ఆ తర్వాత స్టేట్ పబ్లిక్ కమిషన్ పరీక్షలోనూ మంచి ర్యాంక్ సాధించింది. DSP గా పోస్టింగ్ కూడా వచ్చింది. కానీ అంతటితో సంతృప్తి చెందలేదు. అంతకు మించి ఏదో సాధించాలన్న తపనతో ముందుకు సాగింది. యూపీఎస్సీ పరీక్షకు కూడా ప్రిపేర్ అయ్యింది. ఆమె పట్టుదల, కఠోర శ్రమ ఫలించి, మొదటి ప్రయత్నంలోనే ఐపీఎస్ ను క్రాక్ చేసింది. అది కూడా ఎలాంటి కోచింగ్ తీసుకోకుండానే. ప్రస్తుతం లేడీ సింగమ్ గా అందరి మన్ననలు అందుకుంటోన్న ఆ హీరోయిన్ ఎవరనుకుంటున్నారా?

సిమల ప్రసాద్.. తెలుగు ఆడియెన్స్ కు ఈ పేరు పెద్దగా తెలియకపోవచ్చు కానీ బాలీవుడ్ ఆడియెన్స్ కు ఈ నటి బాగా పరిచయం. మధ్యప్రదేశ్ లోని భోపాల్ కు చెందిన ఈమె బి.కామ్ చదువుతున్నప్పుడే పలు నాటకాల్లో నటించింది. ఇదే క్రమంలో హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. 2017లో 'అలీఫ్', 2019లో విడుదలైన 'నకాష్' చిత్రాల్లో సిమల ప్రధాన పాత్రలు పోషించింది. అయితే సినిమాల్లో నటిస్తూనే ఉన్నత చదువులు పూర్తి చేసింది సిమల ప్రసాద్. ఆ తర్వాత పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యిది.

ఈ క్రమంలోనే మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హోదాను దక్కించుకున్నారు. అంతటితో విశ్రమించకుండా యూపీఎస్సీ పరీక్షపై దృష్టిపెట్టారు. తొలిప్రయత్నంలోనే అది కూడా ఎలాంటి కోచింగ్ లేకుండానే పరీక్షలో విజయం సాధించారు. ప్రస్తుతం సిమల ప్రసాద్ రైల్వే ఎస్పీగా సేవలు అందిస్తున్నారు. ఎంటర్‌టైన్మెంట్ రంగం నుంచి ప్రజాసేవకు మరలిన సిమల ప్రసాద్ స్టోరీ నేటి జనరేషన్ కు ఆదర్శమని చెప్పవచ్చు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**